తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- సంజీవయ్యనగర్‌లో పవర్ బోర్ ప్రారంభం

కవాడిగూడ, మార్చి 9 : ముషీరాబాద్ నియోజక వర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని దామోదరం సంజీవయ్యనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 6 లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దామోదరం సంజీవయ్యనగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో పవర్ బోర్ ఏర్పాటు చేసినట్లు తెలిపా తెలిపారు. పవర్ బోర్ విద్యుత్ బిల్లులు ఎక్కవగా వస్తున్నాయని, బస్తీలో ఒక్క లైట్, ఫ్యాన్ ఉంటేనే విద్యుత్ బిల్లులు ఎక్కవగా వస్తున్నాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా కవాడిగూడ నుంచి వైస్రాయ్ హోటల్ వరకు రోడ్డు గుంతలు పడి ఉన్నదని, నిర్మాణ పనులను వారం రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. హుస్సేన్ సాగర్ రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మీడియా ఇన్‌చార్జి ఎం. ప్రభాకర్, గోవింద్ రాజ్, మహేశ్‌కుమార్, మక్బూల్, జబ్బార్, వి. నర్సింగ్‌రావు, దస్తగిరి, సుదర్శన్,వెంకటయ్య, కృష్ణ బస్తీ వాసులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముగిసిన మహా శివరాత్రి ఉత్సవాలు

అబిడ్స్, మార్చి 9 : మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా రహీంపురాలోని శ్రీ శంకర్‌జీ హనుమాన్‌జీ దేవాలయంలో మహా జాగరణ్ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ మహా శివరాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందంగుప్తా ఆధ్వర్యంలో ఈ మహా జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరు కాగా వైష్ణవి భజన మండలి సభ్యులతో భజన కార్యక్రమం, ఢిల్లీకి చెందిన మోంటి నగరాజన్ వారిచే వివిధ దేవతా మూర్తుల వేష ధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లతా మా ఫౌండేషన్ చైర్మన్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలత, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మాజీ మంత్రి మల్లారెడ్డి సతీమణి కల్పనారెడ్డి, కార్పొరేటర్లు ఎం. శశికళాకృష్ణ, శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడు కొలుపూరి రమేశ్‌గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

శ్రీ శంకర్‌జీ, హనుమాన్‌జీ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న విరించి దవాఖాన, లతా మా ఫౌండేషన్ చైర్మన్ మాధవీలత, ఉత్సవ కమిటీ కన్వీనర్ సదానందంగుప్తా

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, మాజీ మంత్రి మల్లారెడ్డి సతీమణి కల్పనారెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాంపల్లి నియోజక వర్గంలోని ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో సీవరేజీ, హుడా పార్కు అభివృద్ధి కోసం రూ. 1,12,40,000తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ శనివారం శంకుస్థాపన చేశారు. ఎంఐఎం నాయకుడు ఎండీ మూసా తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 9

నానల్‌నగర్‌లో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

నానల్‌నగర్ డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే హకీంపేట్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులతో చర్చించి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.

– మెహిదీపట్నం, మార్చి 9

విద్యా వ్యాపారీకరణకు కేంద్రం కుట్ర..

కవాడిగూడ, మార్చి 9: విద్యను వ్యాపారీకరణ చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నదని, ఇది యావత్ దేశాన్ని సంక్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం దోమలగూడలోని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక విద్య కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకుండా ఉండటమంటే దాన్ని కార్పొరేట్ చేయడమేనన్నారు. కొఠారీ కమిషన్ సిఫారసులను అనుసరించి కేంద్ర బడ్జెట్‌లో 10 శాతానికి తగ్గకుండా కేటాయింపులు చేసినపుడే విద్యను ప్రభుత్వ రంగం ద్వారా ఇవ్వడానికి అవకాశాలుంటాయన్నారు. టీఎస్ యూటీఎఫ్ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఎం. సంయుక్త, ఆల్ ఫెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, పూర్వ అధ్యక్షుడు ఎన్. రమణయ్యశాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు, దుర్గాభవాని, కోశాధికారి లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు నాణ్యమైన వైద్యం అందించాలి

మహిళలకు నాణ్యమైన వైద్యం అందించాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. శనివారం టోలిచౌకి షేక్‌పేట్‌వద్ద ఫెమ్ సిటీ ఆస్పత్రి ఐదో వార్షికోత్సవ కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఉమెన్ కాన్ఫరెన్స్ అధ్యక్షురాలు ఫరీదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం మార్చి 9

పౌరహక్కుల పరిరక్షణకు పాటుపడాలి

సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

చిక్కడపల్లి,మార్చి 9: పాలకులు పౌరహక్కుల పరిక్షరణకు పాటు పాడాలని, కాని నేడు ఆ పరిస్థతి కనిపించడం లేదని సుప్రీం కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభ శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సుదర్శనరెడ్డి మాట్లాడుతూ.. మన దేశంలో హక్కుల ఉద్యమం స్వతంత్ర్య పోరాటంలో భాగంగా నెహ్రూ ప్రారంభించారని అన్నారు. స్వతంత్ర్యం అనంతరం రాజ్యంగంలో అన్ని హక్కులను చేర్చారని నేడు హక్కుల ఉద్యమ అవసరం మరింత ఉందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. చరిత్ర తెలియని వారు చరిత్ర గురించి మాట్లాడుతున్నారని, రాజ్యం స్వభావమే అణిచివేత, హింస అని అన్నారు. పోలీసుల ఆలోచనలో ఒక్క శాతం మార్పు రాలేదని, వారు మారాలన్నారు. ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, హర్ష మందిక, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జి.నారాయణరావు పాల్గొన్నారు.

నాటక ప్రదర్శన

రవీంద్రభారతి, మార్చి 9 : తెలంగాణ ప్రభుత్వం, చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో భగవాన్ శరణం కల్చరల్ అసోసియేషన్, యాప్రాల్ హైదరాబాద్ వారి నిర్వహణలో పౌరాణిక పద్యనాటక వైభవాలు శనివారం నగరంలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ నాటకంలో శ్రీకృష్ణుడిగా జొన్నల గడ్డ జగన్‌మోహన్‌రావు, అర్జునుడిగా కె.గణేశ్‌కుమార్, దుర్యోధనుడిగా డాక్టర్ పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, సక్కుబాయిగా గంధం రాజేశ్వరి నటించి నాటకాన్ని రక్తి కట్టించారు. అనంతరం జొన్నలగడ్డ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న నాటక రంగాన్ని కాపాడుకోవడానికి కళాకారులు కృషి చేయాలన్నారు. హార్మోనియం జె.శ్రావణ్‌కుమార్, డోలక్ శ్రీనివాస్ సహకారం అందించారు. కళాకారులకు ఆలయ కమిటీ వారు సత్కరించి అభినందనలు తెలిపారు.

శ్రీకృష్ణరాయబారం, సతీసక్కుబాయి నాటకాలను ప్రదర్శిస్తున్న కళాకారులు

51వ రాష్ట్ర అంతర్ జిల్లా క్యారమ్ పోటీలు ప్రారంభం

అంబర్‌పేట, మార్చి 9 : క్యారమ్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో 51వ రాష్ట్ర అంతర్‌జిల్లా క్యారమ్ పోటీలు స్థానిక మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ప్రారంభమయ్యాయి. మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మదన్‌రాజ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి శోభన్‌రాజ్, ఉప్పు సుధాకర్, సాయికృష్ణ, సత్యనారాయణ, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

అన్నదానం

అబిడ్స్, మార్చి 9 : మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీ సురాభాండేశ్వర ఆలయం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గొడిశాల నరేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్‌గౌడ్, ముఖ్య సలహాదారులు నిర్మల నీలకంఠంగౌడ్, బుర్రా భాస్కర్‌గౌడ్ తెలిపారు. శనివారం రహీంపురాలోని చారిత్రాత్మకమైన గౌండ్ల మఠం శ్రీ సురాభాండేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలలో భాగంగా శ్రీ సురాభాండేశ్వర, భ్రమరాంబదేవి కల్యాణ మహోత్సవం, పల్లకి సేవ, అగ్ని గుండాల కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కౌండిన్య హాల్‌లో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య సలహాదారులు గోదా వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గడ్డమీది యజ్ఞేశ్వర్ గౌడ్, కోశాధికారి నిర్మల మనుజేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పంజాల అశోక్ కుమార్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

రహీంపురా కౌండిన్య హాల్‌లో అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న నవీన్‌కుమార్‌గౌడ్, నీలకంఠంగౌడ్ తదితరులు

వీర్‌హనుమాన్ ఆలయ అధ్యక్షుడిగా రమేశ్‌దాస్

జాంబాగ్‌లోని వీర్‌హనుమాన్ దేవాలయ నూతన అధ్యక్షుడిగా కొత్త పల్లి రమేశ్‌దాస్ మేరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఈ ఎన్నిక జరిగింది. ముఖ్య అతిథిగా లాల్‌దర్వాజ మహంకాళి దేవాలయ మాజీ చైర్మన్ కె. వెంకటేశ్ హాజరై రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు ఎస్‌బీ సంగెవార్, ఆలయ కమిటీ చైర్మన్ వెన్ను జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ డాక్టర్ హరికిషన్ గౌడ్, కమిటీ ప్రధాన కార్యదర్శి కె.నవీన్ మేరు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, మార్చి 9

అమ్మవారికి పూజలు

కాచిగూడ, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సాయిగణేశ్ హౌస్‌ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గోల్నాకలోని ఖర్కానలైన్‌లో ఉన్న అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు క్యాసా రవికుమార్, సభ్యులు బోగస్వామి, పాక స్వామి, ఆంధ్రపు రాజు, శ్రీనివాస్, నగేశ్, అంబదాస్, ఘన్‌శ్యాం, ప్రభాకర్, రిషి, బస్తీవాసులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి

- డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్

కవాడిగూడ, మార్చి 9: మహిళలు అన్ని రంగాల్లో రాణించినపుడే అభివృద్ధి సాధ్యమని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, జి. కృష్ణవేణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణ మఠంలో యోగానంద రఘు మహరాజు, నవ భారత లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల సేవా విభాగంలో మహిళల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు మహిళా ఫ్రీడమ్ ఫైటర్స్ పుస్తకాలు, పండ్లు, పోషకాహారం అందజేశారు. ఇన్‌చార్జి హారతి, బాలబాలికలు పాల్గొన్నారు.

బాలబాలికలకు పుస్తకాలు అందజేసిన డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, జి. కృష్ణవేణి

కేర్ దవాఖానలో..

కేర్ దవాఖానలో మహిళా డాక్టర్లు, సిబ్బంది సంబురాలు

కవాడిగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ముషీరాబాద్‌లోని గురునానక్ కేర్ దవాఖానలో మహిళా డాక్టర్లు, సిబ్బంది మహిళా దినోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేర్ దవాఖాన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ అబ్ధుల్ నఫే, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జీ. సూర్యప్రకాశ్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వాతి, శిరీషరెడ్డి, డాక్టర్ అర్చన, డాక్టర్ శ్రీలతారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

చిక్కడపల్లి : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, ప్రశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

రవీంద్రభారతి : మహిళలు అన్ని రంగాలలో రాణించాని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ ఉపాధ్యాయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సౌంత్ ఇండియా అడ్వకేట్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. హైకోర్టు న్యాయవాది నవీన్‌రాజ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను ఎదుర్కొనేందుకు ప్రతి బాలిక తప్పనిసరిగా కరాటే, కర్రసాములో శిక్షణ పొందాలన్నారు. అనంతరం మేజర్ డాక్టర్ డి.జయసుధ చౌదరి, డాక్టర్ రుమిలా సీతారాంకుమార్, పరమేశ్వరి జగారిలను మహిళా రత్న అవార్డులతో సత్కరించారు. సౌంత్‌ఇండియా అడ్వకేట్ జాక్ అధ్యక్షుడు సుధానాగేందర్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, న్యాయవాదులు శ్రీధర్, ఫ్రాంక్లి వెంకటేశ్వర్లు, పి.సతీశ్ పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మహిళలను సత్కరించిన వక్తలు

'గంజాయి శంకర్' పేరును తొలగించడాన్ని స్వాగతిస్తున్నాం..

కవాడిగూడ, మార్చి 9: గంజాయి శంకర్ చిత్రం పేరును తొలగిస్తున్నట్లు ఆ చిత్ర యూ నిట్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని జవహర్ బాల్ మంచ్ హైదరాబాద్ చైర్మన్ విదుర్ చావ్లా అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కవాడిగూడలో మాట్లాడుతూ.. సాయిచరణ్ హీరోగా ఇటీవల 'గంజాయి శంకర్' పేరుతో సినిమా తీశారని, ఆ పేరు పెట్టడం వల్ల యువత, విద్యార్థులు సినిమా చూసి చెడిపోయే అవకాశం ఉన్నదని, తక్షణమే ఆ పేరును తొలగించాలని కోరుతూ సెంట్రల్ సెన్సార్ బోర్డు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో సెంట్రల్ సెన్సార్ బోర్డు, హోంశాఖ ఆ చిత్ర యూనిట్‌కు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. వెంటనే ఆ చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్ పెట్టి గంజాయి శంకర్ పేరును తొలగిస్తున్నట్లు ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.

మహిళా జర్నలిస్టులకు 31 వరకు వైద్య శిబిరం

కవాడిగూడ, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ కేర్ దవాఖానలో శనివారం నుంచి మహిళా జర్నలిస్టులకు స్వల్ప రుసుముతో ఈ నెల 31 వరకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ముషీరాబాద్ కేర్ దవాఖాన మీడియా సెల్ ఇన్‌చార్జి సతీశ్ తెలిపారు. జర్నలిస్టుల కుటుంబానికి చెందిన మహిళలు, మహిళా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

కులగణనపై కేంద్రం కాలయాపన

కాచిగూడ,మార్చి 9: కేంద్ర ప్రభుత్వం జనగణనలో బీసీల కులాల వారీగా లెక్కింపు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నదని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ అన్నారు. శనివారం నింబోలిఅడ్డాలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతోపాటు ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేన్లు కల్పించాలని అన్నారు. ఇప్పటికీ బీసీలకు ప్రజాస్వామ్య బద్ధంగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరడంలేదని ఇప్పటికైనా బీసీలకు దక్కాల్సిన హక్కులను కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

అంబర్‌పేట, మార్చి 9: బాగ్‌అంబర్‌పేట డివిజన్ సాయిమధురానగర్, తిలక్‌నగర్ ప్రాంతాలలో జరుగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ, సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఈ డ్రైనేజీ పనులతో శాంతినగర్, సాయిమధురానగర్, పోచమ్మబస్తీ, నందనవనం ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మాజీద్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు జె.బాలరాజు, శ్రీహరి, సునీల్, ఆర్.రమేశ్, ఎం. శ్రీనివాస్, మహేశ్, సంజీవ్ చౌదరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

తిలక్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ, మార్చి 9: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, కుద్బిగూడ బస్తీలలో శనివారం పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సంతోష్, భీంరాజ్, ఓంప్రకాశ్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల సామాజిక సమ్మేళనం

అంబర్‌పేట, మార్చి 9 : బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ ఇందిరానగర్‌లో కుల సంఘాల సామాజిక సమ్మేళనం శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.అమృత, జిల్లా అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేశ్, నల్లకుంట ఓబీసీ మోర్చా అధ్యక్షుడు యాదగిరి, నందకుమార్ యాదవ్, ఎస్.వెంకటస్వామిగౌడ్, ఎంబీ కిశోర్‌కుమార్, డి. వెంకటేశ్, మధుయాదవ్, ధర్మేందర్, మధు, వీరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో మాట్లాడుతున్న జి.ఆనంద్‌గౌడ్, కార్పొరేటర్ వై.అమృత

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నల్లకుంటలోని కోరంటి దవాఖానలో నిర్వహించిన ఉత్సవాలలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మార్చి 9

తెలంగాణ సిటిజన్స్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ

చిక్కడపల్లి,మార్చి 9 : షెడ్యూల్డ్ కులాలు, తెగల అత్యాచారాల నిరోధక చట్టం 1989 పటిష్టంగా అమలు చేయడం కోసం అధికారుల పనితీరుపై ప్రజల నిఘా ద్వారా చట్టాన్ని పరిరక్షించుకునేందుకు తెలంగాణ సిటిజన్స్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. దళిత బహుజన శ్రామిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. నరసింహ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులుగా జేబీ రాజు, రిటైడ్ పోలీస్ అధికారి ఈ.ఆనందం, న్యాయవాది గాలి వినోద్‌కుమార్, మాజీ సీడబ్ల్యుసీ చైర్మన్ శ్యామలదేవి, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, పులి కల్పన, పీహెచ్ ఆనంద్, శివలింగం, చలపతిరావు తదితర సభ్యులు బాధ్యతలు చేపట్టారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేబీ రాజు